

# అద్దం పగిలింది.

– యర్రా పత్తి విజయలక్ష్మి

కాంతిరేఖ అస్తమించింది అన్నవార్త విని సినీ ప్రేక్షకులు విలవిలలాడిపోయేరు. ఆ దుస్సంఘటన జనంలో ఓ సంచలనాన్ని సృష్టించింది. కాంతిరేఖ ఎందుకు చనిపోయింది? ఆమె సహజంగా చనిపోయిందా లేక ఎవరేనా ఆమె మీద కక్షవహించి హత్య చేసారా? పోలీసులపై ప్రశ్నల వర్షం కురిపించేరు. ఒకటి మాత్రం నిర్ధారణగానే తేలింది – ఆమె సహజంగా చనిపోలేదు. ఆమె ఆ రాత్రి తాగిన విస్కీలో బాగా నిద్రమాత్రలు కరిగించి వున్నాయి. ఆమె మరి ప్రొద్దున్న లేవ లేదు. అలా కోమాలోకి పోయి, ఆ మరుసటి రోజు పదకొండు గంటలకు మరణించింది.

కాంతిరేఖకు మన రాష్ట్రంలో ప్రతి పట్టణంలోనూ ఓ అభిమాన సంఘం వుంది. పదుచుపిల్లలున్న ప్రతి గృహంలోనూ ఆమె ఫోటో వున్న కాలెండర్లున్నాయి. యువకులకు ఆమె ఆరాధ్య దేవత. యువతులకు ఆమె ఒక మోడల్. ఆమె వేషభాషల్ని అనుకరించని స్త్రీలు లేరు. అంతటి సౌందర్యం ఆమెది. అంత గొప్ప నటీమణి ఆమె. దక్షిణాది భాషలు నాల్గింటా ఆమె సినీమాలలో నటించింది. సంభాషణలను ఆమె స్వయంగా చెప్పేది. ఆమె స్వరం కూడా ఆమె రూపుకు మల్లే మధురంగా వుండేది. ఆమె కొన్ని వందల చిత్రాల్లో నటించింది. చాలా ఆర్జించింది. ఆమె విచ్చలవిడిగా ఖర్చుచేసినా, ఆమె చనిపోయిన నాటికి సుమారు ఎనభై లక్షల ఆస్తి మిగిలింది. ఆమె గతించిన నాటికి ఆమె వయస్సు ఏభైరెండు. ఆ వయస్సులోనూ ఆమె అందంగానే వుండేది. ఆ ఇంట్లో వుండేది తొమ్మిది మంది – కాంతిరేఖ, ఆమె భర్త శశికుమార్, ఆమె పరిచారిక చంద్రిక, నౌఖరు రామయ్య, వంట మనిషి శాంతమ్మ, పనిమనిషి కాంతి, తోట మాలి సురిడయ్య, డ్రైవరు జంబూనాథం, గేటు వాచ్‌మన్ రాంసింగ్. ఆమె మరణానికి కారకులు ఎవరై వుండొచ్చు? ఆ ఇంట్లో వున్నవాళ్ళంతా ఆరోగ్యంగా, తీరుగా, రూపురేఖలతో వున్నవాళ్ళే.

> **అదంతే**
>
> కుర్రాడితో అన్నాడు పెద్దమనిషి – "మీనాన్న గారున్నారా. డబ్బు ఇవ్వాలి"
>
> "మీరు ఇవ్వాలా... మా నాన్నగారివ్వాలా?"
>
> "నేనే ఇవ్వాల"
>
> "నాకివ్వండి ఇచ్చేస్తాను"
>
> "మీనాన్నగారివ్వాలంటే"
>
> "ఊరెళ్ళారు. ఎప్పుడొస్తారో తెలియదు"
>
> – కె.వి. మధుసూదనరావు

ఎవ్వరూ కురూపులూ, వృద్ధులూ కారు. ఆమె భర్త శశికుమార్ వయస్సు సుమారు నలభై సంవత్సరాలు.

పోనీ ఆమె ఆత్మహత్య చేసుకుందనడానికి తగిన కారణాలూ దొరకలేదు. ఆమెకు బోలెడంత ఐశ్వర్యముంది. మంచి వయస్సులో వున్న అందమైన భర్త వున్నాడు. వారిద్దరి మధ్యా అన్యోన్యతేగాని మరే భేదాభిప్రాయాలూ లేవు. ఆమె మూడు వివాహాలు చేసుకుంది. ఆమె మాజీ భర్తలిద్దరూ సినీమాలలో హీరో వేషాలు వేస్తున్నవారే. ఆమెతో వారికి స్నేహమేగాని వైరమేమీ లేదు.

"నాకూ అంతుచిక్కడంలేదండి. ఆమె చనిపోవల్సిన అగత్యమేమీ లేదు. మరి ఎవరేనా ఆమెను చంపేసేరనుకుందామంటే, ఆమెకు శత్రువులెవరూ లేరండి. ఆ భర్త అంతటి సాహసం చేస్తాడనుకోను. అతడు చాలా నెమ్మదస్తుడు, భార్యయందు ఎంతో అనురాగం కలవాడు."

పోలీసులకు దొరికిన ఆధారం ఒక్కటే. ఆమె పడకగదిలోని డ్రస్సింగ్ టేబిల్ నిలువుటద్దం ముక్కలై వుంది. బరువైన మయూరి నాట్య బొమ్మ ఆ ముక్కల మధ్య పడుంది.

పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆ ఇంట్లో పనిమనిషి కాంతాన్ని ప్రశ్నించేడు. ఆమె జవాబిచ్చింది – "అయమ్మగారికి శత్రువులెవరూ లేరండి. అయ్యగారికి రేఖమ్మగారంటే ప్రేమేనండీ."

కాంతం చెప్పిన విధానంలో ఏదో సంశయం గోచరించింది ఇన్‌స్పెక్టరు జీవనరెడ్డికి.

"ఆమె భర్త ఆమె కన్నా వయస్సులో చాలా చిన్నవాడుగా తోస్తున్నాడు, మరి వారిరువురూ ఏ గొడవలు లేకుండా వున్నారా?"

"వాళ్ళెప్పుడూ తగూలాడుకోడం నేను చూడలేదండి. కానీండి అయ్యగారు ఆ చంద్రికతో అప్పుడప్పుడూ సరసాలాడ్డం నేను చూసేనండి," అని తడబడుతూ కాంతిరేఖ పెర్సనల్ పరిచారిక, అందమైన చంద్రిక గుట్టు రట్టుచేసింది.

ఇన్‌స్పెక్టరు తరువాత ఆ మృతురాలి భర్త శశికుమార్‌ని ప్రశ్నించేడు.

"మీ భార్య, మీరూ సఖ్యంగా వున్నారా? మరి మీకు విడివిడిగా బెడ్‌రూములెందుకు?"

"అదా – సాధారణంగా నేనూ, ఆమె ఆమె పడకగదిలోనే పడుకుంటాం. కాని ఒక్కొక్కప్పుడు ఆమె మూడ్ షూటింగుల నుంచి వచ్చేక పాడయి వుంటుంది, ఏ డైరెక్టరుతోనో, ఏ ప్రొడ్యూసర్‌తోనో ఘర్షణపడి వచ్చినప్పుడు. అప్పుడామె ఒంటరిగా పడుకుంటుంది. ఆ కోపంలో ఎవ్వర్నీ, నన్ను కూడా తన గదిలోకి రానివ్వదు. మీకు తెలుసు అనుకుంటా ఈ సినిమా తారలకు బోలెడన్ని మూడ్స్. వాళ్ళంతా టెంపర్‌మెంట్ జీవులు."

"మీరు ఏం పని చేస్తుంటారు? మీకు ఆమెతో

వివాహమై ఎన్నాళ్ళయింది?"

"మా పెళ్ళయి సుమారు అయిదేళ్ళవుతుంది. నేను మొదట ఓ సినిమా మేగజైన్‌కి ముఖ్య రిపోర్టరుగా పనిచేస్తుండేవాణ్ణి. ఆ విధంగా నాకు సినిమా పరిశ్రమలోని వ్యక్తులందరితోను పరిచయముండేది. కాంతిరేఖను నేను బాగా ఎరుగుదును. హఠాత్తుగా ఓనాడు కాంతిరేఖ నన్ను తనింటికి డిన్నర్‌కని పిలిచింది. ఆ సమయంలో ఆమె తనని వివాహం చేసుకోగలనా అని అడిగింది. నా అదృష్టానికి పొంగిపోయేను. నేనో అనామకుణ్ణి. నా రూపమే నాకున్న ఆస్తిపాస్తులు. ఆమె నా కన్నా పది పన్నేండేళ్ళు పెద్దదయితే మాత్రం ఏం మునిగింది? ఆమె ఆ వయస్సులోనూ అందగత్తే, పేరుప్రఖ్యాతులున్న నటీమణి. లెక్కలేనంత ఆస్తి ఆర్జనా వున్నాయి. ఇప్పుడు నేను దర్జాగా ఏ చింతా లేకుండా బ్రతుకుతున్నా."

"ఇప్పుడు నేనో సున్నితమైన విషయం గురించి అడగబోతున్నాను, మరోలా భావించకండి."

"ఫరవాలేదు అడగండి, నా భార్య ఎందుకు చనిపోయిందో తెల్సుకోవాలని నా కెంతో ఆదుర్దాగా వుంది."

"మీకూ, మీ ఇంట్లోని పరిచారిక చంద్రికకూ సంబంధముందని విన్నాను, నిజమేనా?"

"అవును – ఈ సంగతిని ఇంట్లో నౌకర్లెవరో కనిపెట్టి మీకు చెప్పినట్లున్నారు. కాని దయచేసి పత్రికలవాళ్ళకు తెలియజేయకండి. వాళ్ళు అసలు విషయాన్ని వదిలేసి నన్నే హంతకుడిగా చిత్రిస్తారు. నా భార్య అందంలేని వాళ్ళను తన దరిదాపులకు రానివ్వదు. ఆమెది అదో వింతైన మనస్తత్వం. ఆమె పరిచారిక చంద్రిక అందమైంది – మీరూ చూసేవుంటారు. చంద్రిక నా కన్నా పదేళ్ళు చిన్నది. నేను ఆమెయందు ఆకర్షితుడనయ్యేను. వీలుచిక్కినప్పుడల్లా ఏదో చిన్న చిన్న సరదాలు. కాని మా ఇద్దరికీ కాంతిరేఖంటే ఎంతో అభిమానం. ఆమె వంటి మీద చీమ ప్రాకినా సహించలేము. మమ్మల్ని అనుమానించకండి" అన్నాడు కాంతిరేఖ భర్త శశికుమార్.

"సరే, మరొక్క విషయం – మీ భార్య పడకగదిలోని డ్రెస్సింగ్ టేబిల్ అద్దం పగిలివుంది. ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది?"

"ఏమోనండి. ఆమె చనిపోయిన నాటి రాత్రే ఆ అద్దం ముక్కలైంది. ఆనాటి మధ్యాహ్నం నేనామె గదిలోకి వెళ్ళేను. అప్పుడా అద్దం పగిలి లేదు."

"పోనీ కారణాన్ని మీరూహించగలరా?"

"ఆమెకు ఎందుకో విపరీతంగా కోపం వచ్చి ఆమే అద్దాన్ని విరగ్గొట్టి వుంటుంది. ఆమెకు గత రెండు సంవత్సరాలుగా ఎక్కువగా సినిమా వేషాలు లేవు. వచ్చినా తల్లి వేషాలే వస్తున్నాయి. ఆమె ఆ వేషాలను ఒప్పుకుంటున్నా, గతకాల వైభవాలను తల్చుకుని, ఆమె ప్రస్తుత స్థితికి కాస్త బాధపడక తప్పలేదు."

"సమాజం మారాలని ప్రతివారూ గోలచేయడమే తప్ప, ఆ మార్పుకు తమ వంతుగా ఏమి చేస్తున్నారు? అని ఆలోచించరు. ప్రత్యేకించి సమాజం ఎక్కడో లేదు, మనమంతా కలిస్తేనే సమాజం."

– మహాత్మాగాంధీ

సేకరణ: డి.స్వాతి

ఇన్‌స్పెక్టర్ ఆలోచనలో పడ్డాడు. తరువాత నౌకరు రామయ్యను ప్రశ్నించేడు.

"ఆనాడు ఎవరో అమ్మగారు, ఆమె చిన్ననాటి స్నేహితురాలట గుడివాడ నుంచి వచ్చేరు. ఆమె అమ్మగారితో ఆ మధ్యాహ్నం గడిపి వెళ్ళిపోయేరు. మరెవ్వరూ రాలేదు. ఆమె వెళ్ళిపోయిన తరువాత కొంతసేపటికి అమ్మగారు నన్ను పిలిచి నా చేతికో ఉత్తరం ఇచ్చి పోస్టులో వెయ్యమన్నారు. అంతేనండి ఆనాడు జరిగిన విషయం."

"మరి ఆ ఉత్తరం మీదున్న ఎడ్రసు చూసేవా – పోస్టులో వేసేవా?"

రామయ్య గతుక్కుమన్నాడు. బిత్తరచూపులు చూసేడు. ఇన్‌స్పెక్టరు గదమాయించేడు.

"సార్ క్షమించాలి – పొరబాటు జరిగిపోయింది. ఆ మర్నాడు పోస్టులో వేద్దామని ఆ రాత్రి ఆ ఉత్తరాన్ని జేబులో పెట్టుకుని దాని విషయమే ఆ తరువాత మరచిపోయేను. ఆ ఉత్తరం అవుట్‌హౌస్‌లో నా పాత చొక్కా జేబులో వుండిపోయిందండి. ఇప్పుడే తెచ్చిస్తా."

రామయ్య త్వరగా వెళ్ళి ఆ ఉత్తరాన్ని తెచ్చిచ్చేడు ఇన్‌స్పెక్టర్ జీవనరెడ్డికి. ఆ కవరు పైన తన పేరు, తన పోలీస్ స్టేషను ఎడ్రసుండడం చూసి జీవనరెడ్డి ఆశ్చర్యపోయేడు.

"ఇన్‌స్పెక్టర్ రెడ్డిగారికి – నమస్తే. నేనీ రాత్రి మరికొద్ది గంటలలో నా జీవితాన్ని అంతం చేస్తున్నాను. నా చావుకు ఎవ్వరూ బాధ్యులు కారు. అందుచేత దయచేసి మీరెవ్వర్నీ అనుమానించి బాధించకండి. నేనెందుకు నా మరణాన్ని ఆహ్వానిస్తున్నానో చెబుతున్నా.

మొన్నటి సాయంత్రం నా షూటింగ్ కాన్సిల్ అయి, అనుకోకుండా ముందుగా ఇంటికి వచ్చేను. ఆనాడు నా పరిచారిక చంద్రిక తలబాధగా వుందని నాతో స్టుడియోకి రాలేదు. నేను మేడ మీదకు పోయేసరికి నా భర్త పడకగది నుండి మెల్లగా ఏవో మాటలు వినవస్తుంటే, అనుమానం కలిగి కిటికీ వద్దకు పోయి లోనికి చూచేను. నా భర్త, చంద్రిక సరససల్లాపాలలో తన్మయత్వం చెందుతున్నారు. నా భర్త అన్నాడు – 'రేఖ అందంగా వున్నప్పటికీ కా లావెక్కింది. మునుపున్న ఆ తీరు ముఖంల గాని, శరీరంలోగాని ఇప్పుడు లేదు. బహుశా మ మూడు, నాలుగు సంవత్సరాలకు రబ్బరు బం లాగయిపోయి ఆ అందమైన రేఖలన్నీ మాయ మవుతాయనుకుంటా'. చంద్రిక అంది 'అవ మెడను చూసేరా ఎంత లావెక్కిందో. అందు నేను అమ్మగార్కి మరీ మరీ చెప్తుంటా తిండి బాగా తగ్గించేయమని.'

వారిద్దరి కలియక నన్నంతగా బాధించలేదు. ఏమంటే నా మాజీ భర్తలూ అప్పుడప్పుడూ అట్లాంట సరదాలకు పోవడం నాకు తెలుసు. నా కంట పదేళ్ళు చిన్నవాణ్ణి చేసుకున్నాడు నేనూహించుక న్నదే, ఇతడూ అప్పుడప్పుడు చిరుతిళ్ళకు ఆశపడ్తాడని నేను గత ముప్పై ఏళ్ళుగా ఈ సినీ లోకంల పెరిగినదాన్నే. ఇట్లాంటి సంపర్కాలు నాకేమీ కొ కాదు. కాని నన్ను బాగా బాధించింది వా మాటలే – నేను కొవ్వుబంతినయిపోతున్నాన నా అందం మాయమౌతున్నదని.

ఈ మధ్యాహ్నం నా ఇంటికి నా చిన్ననా స్నేహితురాలు, నాకు అత్యంత ప్రియమైన న అభిమాని నా వద్దకు వచ్చింది. అప్పుడు ఆ మాటా ఈ మాట అయింతరువాత ఆమె అం "సుబ్బులూ (నా అసలు పేరులెండి) ముస దానివయిపోతున్నావ్. అప్పటి నీ రూపే లేదు. కళ్ళ క్రింద ఆ చారలేమిటి? నీ గుండెలు బాగా బరువెక్కినట్లున్నాయి. లావెక్కిపోతున్నావే. డాక్టరునైనా సంప్రదించకూడదూ, సన్నబడడానికి నీ చర్మానికి మునుపున్న కాంతిని రాబట్టడానికి నువ్వు జాగ్రత్తపడకపోతే ఈ తల్లి వేషాలూ వదులుకోవల్సి రావచ్చు – జాగ్రత్త!" అని హెచ్చరించి పోయింది.

అంతే, ఆమె వెళ్ళిపోయిం తరువాత నా బెడ్ రూములో డ్రెస్సింగ్ టేబిల్ ముందు కూర్చుని అద్దంలో నన్ను నేను పరీక్షించుకున్నాను. వాళ్ళన్నది నిజమే అనిపించింది. నేను దేన్నైనా భరించగలనుగాని, నా అందం పోవడాన్ని తట్టుకోలేను. ఇన్నాళ్ళూ నా సౌందర్యాన్ని గొప్పగా చూపే ఆ అద్దం ఇప్పుడు నా వికారాన్ని చూపుతూ పరిహసిస్తున్నట్లుంది. ఆ కోపంలోనే ఆ అద్దాన్ని పగలగొట్టేను. ఆ అద్దంలా నా మనస్సూ వి లమైంది. దయచేసి ఈ విషయాన్ని బయట లోకానికి తెలియనివ్వకండి. నా చుట్టూ వున్నవాళ్ళకు చాలా ఖేదం కల్గుతుంది. నేను నిద్రపట్టక ఆ నాగుడు మైకంలో పొరబాటున ఎక్కువ నిద్రమాత్రలు వేసుకుని యాక్సిడెంటల్‌గా చనిపోయేనని చెప్పండి. మీరూ నా అభిమాని స్నేహితులు గనుక నా గుట్టును బయటపెట్టకండి – శలవు" అని కాంతిరేఖ ముగించింది.